# నవతరం

నేటితరం కోసం...

హైదరాబాద్ | ఆదివారం, జనవరి 4, 2026 | సంపుటి:11 | సంచిక : 255 | పేజీలు: 8 | వెల : రూ.5


## దువ్వాడ రైల్వే స్టేషన్‌లో ఆర్మీ జవాను ఆత్మహత్య

ఓ ఆర్మీ ఉద్యోగి రైలు పట్టాలపై పడుకొని బలవన్మరణానికి పాల్పడటం దువ్వాడ రైల్వే స్టేషన్ లో తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన నీలాపు వెంకటరెడ్డి అనే సైనిక ఉద్యోగి దువ్వాడ రైల్వే స్టేషన్‌లోని ఫ్లాట్ ఫామ్ 1 వద్ద అందరూ చూస్తుండగానే, ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫ్లాట్ ఫామ్‌పైకి రైలు వస్తుండటాన్ని గమనించిన అతను ఒక్కసారిగా పట్టాలపైకి దూకాడు. రైలు డ్రైవర్ వేగాన్ని తగ్గించేలోపే అతను పట్టాలపై తలపెట్టి పడుకోవడంతో రైలు చక్రాల కింద మెడ తెగి అక్కడికక్కడే మృతి చెందాడు.



## ఆపరేషన్ సిందూర్‌పై చైనాకు వంత పాడిన పాక్

- ఘర్షణలు తగ్గించడంలో చైనా పాత్ర ఉందన్న పాక్ వాదన
- మే 6%-%10 మధ్య చైనా నిరంతర సంప్రదింపులు
- బీజింగ్ సింపోజియంలో వాంగ్ యీ వ్యాఖ్యలు
- మూడో పక్ష జోక్యం లేదన్న భారత్ స్పష్టం
- చైనా-పాక్ దగ్గరపడ్డంపై భద్రతా ఆందోళనలు

2లో

## తెలంగాణ నీళ్ల హక్కులపై పదేళ్ల మోసం

- పాలమూరును అటకెక్కించిన బీఆర్ఎస్: ఉత్తమ్
- పాలమూరు-రంగారెడ్డి చారిత్రక తప్పిదాలను సరిదిద్దుతున్నాం: ఉత్తమ్
- అప్పుల పాలన-ప్రాజెక్టుల శూన్యం
- పాలమూరు-రంగారెడ్డిపై కుట్రలు, కాలయాపన
- 90 టీఎంసీలతోనే ప్రాజెక్టు పూర్తి
- కాంగ్రెస్ హయాంలో చుక్కనీరు బయటకు పోనివ్వం

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం: సీఎం చంద్రబాబు

- పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు
- దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి



పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్-డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (%జవీ×జు%) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది.దదీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి,

- మిగతా 2వ పేజీలో

## డ్రగ్స్ తీసుకుంటూ.. పోలీసులకు చిక్కిన ఎమ్మెల్యే కుమారుడు!

- జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్
- డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కిన సుధీర్ రెడ్డి
- డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా నిర్ధారణ

2లో



జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి అరెస్ట్ అయ్యాడు. సుధీర్ రెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కాడు. డ్రగ్స్ టెస్టులో సుధీర్ రెడ్డికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. సుధీర్ రెడ్డితో పాటు మరొకరిని పోలీసులు



మెక్సికోలో 6.3 తీవ్రత భూకంపం

## ప్రజల్లో భయాందోళన

- అకాపుల్కో సమీపంలో భూకంప కేంద్రం
- దక్షిణ, మధ్య మెక్సికోలో తీవ్ర ప్రకంపనలు
- ఇద్దరు మృతి, పలువురికి గాయాలు
- ప్రభుత్వం అప్రమత్తం-సహాయక చర్యలు ప్రారంభం
- ప్రెస్‌మీట్ మధ్యలోనే నిలిపివేత

మెక్సికోలో శక్తివంతమైన భూకంపం సంభవించి ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంప తీవ్రత 6.3గా నమోదైనటు

2లో



## అంజన్న దయతో పునర్జన్మ

- విద్యుత్ ప్రమాదం నుంచి కాపాడారు
- గిరి ప్రదక్షిణ సాకారానికి కరసేవ చేస్తా
- అంజన్న కృపతో 2 రాష్ట్రాలు బాగుండాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



## జలాలపై చర్చ.. గాఢ నిద్రలో బీజేపీ ఎమ్మెల్యేలు

- కీలక అంశంపై అసెంబ్లీలో చర్చ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న మంత్రి ఉత్తమ్
- బ్రిజేష్ ట్రైబ్యునల్ తీర్పుపై ప్రస్తావన
- బీఆర్ఎస్ ఆరోపణలకు గట్టి సమాధానం
- బాధ్యతారాహిత్యంపై విమర్శలు

తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా జలాలు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కీలక చర్చ జరుగుతున్న వేళ బీజేపీ ఎమ్మెల్యేలు సభలో నిద్రిస్తున్న దృశ్యాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన జల వనరుల అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని ఈ ఘటన ప్రతిబింబిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సభలో చోటుచేసుకున్న ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# బీఆర్ఎస్ అబద్ధాపు ప్రచారాలను తిప్పికొట్టండి

- నిజాలు, గణాంకాలతో ప్రజల్లోకి వెళ్లాలి
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు
- బీఆర్ఎస్ పాలనలో జరిగిన జలద్రోహాన్ని బహిర్గతం చేయాలి
- ట్రైబ్యునల్ తీర్పు వరకూ చట్టబద్ధమైన మార్గమే
- 90 టీఎంసీల నీటి ప్రణాళికపై పూర్తి స్పష్టత
- తాగునీరు, రైతుల హక్కులపై ఎలాంటి రాజీ లేదు



కృష్ణా నది జలాల అంశాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ చేస్తున్న అబద్ధపు ప్రచారం తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సీఎం స్పష్టమైన రాజకీయ దిశానిర్దేశం చేశారు. కృష్ణా జలాల విషయంలో గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పులు, తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మౌనంగా ఉండకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆదేశించారు. "వాళ్లు అబద్ధాలతో రాజకీయం చేస్తే, మనం నిజాలతో సమాధానం చెప్పాలి" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.బీఆర్ఎస్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎలా తగ్గిందో, ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నీటిని తరలించుకుపోతే అప్పటి ప్రభుత్వం ఎలా కళ్లుమూసుకుని కూర్చుందో ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు.

మిగతా 2లో



## వెనెజులాపై అమెరికా దాడి

- అంతర్జాతీయ రాజకీయాల్లో పెను ప్రకంపన
- అధ్యక్షుడు మదురో నిర్బంధం అంటూ ట్రంప్ సంచలన ప్రకటన.
- సార్వభౌమాధికారంపై దాడి అంటూ రష్యా ఘాటైన ఖండన
- 'అగ్రరాజ్య ఉగ్రవాదం'గా అభివర్ణించిన క్యూబా
- ఐక్యరాజ్యసమితి చార్టర్ ఉల్లంఘన అని ఇరాన్ ఆగ్రహం
- అత్యవసర భద్రతా మండలి సమావేశం కోరిన దేశాలు

వెనెజులాపై అమెరికా చేపట్టిన సైనిక చర్య అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. లాటిన్ అమెరికా ప్రాంతంలో శనివారం చోటుచేసుకున్న ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వెనెజులాపై అమెరికా భారీ సైనిక దాడికి పాల్పడిందని, ఈ దాడిలో ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్యను కూడా అదుపులోకి తీసుకుని దేశం నుంచి తరలించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ప్రకటించడం సంచలనంగా మారింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే పలు

# అంజన్న దయతో పునర్జన్మ

జగిత్యాల:కొండగట్టు అంజన్న(ఆంజనేయస్వామి) తమ ఇంటి ఇలవేల్పు అని.. గతంలో ఓ విద్యుత్ ప్రమాదం నుంచి ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కొండగట్టు అంజన్న దయతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శనివారం తెలంగాణలోని జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో రూ.35.19కోట్ల టీటీడీ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. హైదరాబాద్‌లోని బేగంపేట నుంచి చాపర్ ద్వారా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్‌టీయూ కళాశాల వద్ద గల హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం పవన్ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కొండగట్టులో 'వాయుపుత్ర సదన్' పేరిట 98 వసతి గదులు, సుమారు 2 వేల మంది హనుమాన్ దీక్ష విరమణ చేసేవిధంగా మండప నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్ మాట్లాడారు. గతంలో కొండగట్టు పర్యటన సందర్భంగా వసతి గదుల నిర్మాణం, అభివృద్ధి పనులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, టీటీడీ సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేశానన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ మాస్టర్‌ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టడం హర్షణీయమని పేర్కొన్నారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తానే కర సేవకుడిని అవుతానన్నారు. అనంతరం పవన్ నాచుపల్లి సమీపంలోని బృందావనం రిసార్ట్‌కు చేరుకున్నారు. తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన 148 మంది సర్పంచ్‌లు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లతో భేటీ అయ్యారు. తర్వాత జనసేన ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ జన సైనికులకు అండగా ఉంటానని, ప్రతి ఒక్కరూ ప్రజల పక్షాన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాగా, బృందావనం రిసార్ట్ దగ్గర పవన్ అభిమానులు ఆందోళనకు దిగారు. తమను రిసార్ట్ లోపలికి అనుమతించాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

# వెనెజులాపై అమెరికా దాడి

దేశాలు తీవ్రంగా స్పందించాయి. ముఖ్యంగా రష్యా, ఇరాన్, క్యూబా దేశాలు అమెరికా చర్యను తీవ్ర పదజాలంతో ఖండించాయి. ఇది వెనెజులా సార్వభౌమాధికారంపై, ప్రాదేశిక సమగ్రతపై బహిరంగ దాడి అని అవి అభివర్ణించాయి.అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా విరుద్ధమని రష్యా విదేశాంగ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇలాంటి దాడులకు ఏ విధమైన న్యాయసమ్మత కారణాలు చెప్పినా అవి నిలకడలేనివేనని స్పష్టం చేసింది. కేవలం సైద్ధాంతిక శత్రుత్వం, రాజకీయ ఆధిపత్య ధోరణుల కారణంగానే అమెరికా ఈ చర్యకు పాల్పడిందని రష్యా ఆరోపించింది. లాటిన్ అమెరికా ప్రాంతం శాంతి క్షేత్రంగా ఉండాలని, అక్కడి దేశాలు తమ భవిష్యత్తును స్వేచ్ఛగా నిర్ణయించుకునే హక్కు కలిగి ఉండాలని రష్యా స్పష్టం చేసింది. వెనెజులా ప్రజలకు తమ పూర్తి సంఘీభావం ఉంటుందని, వారి సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజానిదేనని రష్యా ప్రకటించింది. ఈ పరిణామాల నేపథ్యంలో వెనెజులా అభ్యర్థన మేరకు తక్షణమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని రష్యా డిమాండ్ చేసింది. క్యూబా కూడా అమెరికా దాడిపై ఘాటుగా స్పందించింది. క్యూబా అధ్యక్షుడు మిగ్యూల్ డియాజ్-కెనెల్ ఈ దాడిని "నేరపూరిత చర్య"గా అభివర్ణించారు. ఇది వెనెజులా ప్రజలపై జరుగుతున్న అగ్రరాజ్య ఉగ్రవాదమని ఆయన సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. లాటిన్ అమెరికా దేశాలపై అమెరికా ఎన్నాళ్లుగానో కొనసాగిస్తున్న జోక్య ధోరణికి ఇది మరో ఉదాహరణ అని క్యూబా విమర్శించింది. వెనెజులా ధైర్యవంతులైన ప్రజలు ఈ దాడిని ఎదుర్కొనే శక్తి కలిగి ఉన్నారని, క్యూబా ప్రభుత్వం వారి పక్షానే నిలుస్తుందని డియాజ్-కెనెల్ స్పష్టం చేశారు. క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ కూడా అమెరికా చర్యను తీవ్రంగా ఖండిస్తూ, ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కిన పిరికిపంద చర్య అని వ్యాఖ్యానించారు.

# జలాలపై చర్చ.. గాఢ నిద్రలో బీజేపీ ఎమ్మెల్యేలు

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కృష్ణా జలాలు, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టులపై సుదీర్ఘంగా వివరిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గణాంకాలు, జీవోలు, ట్రైబ్యునల్ అంశాలు, కేంద్ర ప్రభుత్వ పాత్ర వంటి అంశాలను మంత్రి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ త్వరలో తీర్పు వెలువరించే అవకాశాలపై ఆయన ప్రస్తావించారు. ఇంత కీలక అంశాలపై చర్చ జరుగుతుండగా, సభలో కొందరు బీజేపీ ఎమ్మెల్యేలు నిద్రలోకి జారడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చర్చలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టారు. కృష్ణా జలాల విషయంలో గత పాలనలో జరిగిన తప్పిదాలను వివరించడంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభకు వివరించారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును చట్టబద్ధంగా, దశలవారీగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం నుంచి తీసుకోవాల్సిన అనుమతులు, ట్రైబ్యునల్ తీర్పుల ప్రాధాన్యం వంటి అంశాలను కూడా ఆయన వివరించారు. ఈ సందర్భంగా కేంద్రం తరఫున తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టమైన సూచనలు చేశారు. అయితే ఇలాంటి కీలక చర్చ జరుగుతున్న సమయంలో ప్రభుత్వ వాదనలను విని, వాటిపై తమ అభిప్రాయాలు, విమర్శలు వ్యక్తం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షాలదేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా బీజేపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రయోజనాలపై గట్టిగా మాట్లాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. అలాంటి సమయంలో సభలో నిద్రపోవడం ప్రజా సమస్యలపై వారి చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శలు వస్తున్నాయి. ఈ ఘటనపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. "రాష్ట్రానికి నీటి హక్కులు, రైతుల భవిష్యత్తు వంటి అంశాలపై చర్చ జరుగుతుంటే బీజేపీ ఎమ్మెల్యేలకు నిద్ర వస్తోంది. ఇది వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం" అని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ ఆరోపణలకు సమాధానం ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని, కానీ బీజేపీ నుంచి సరైన స్పందన లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని అంటున్నారు. మొత్తం మీద కృష్ణా జలాలు, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు వంటి కీలక అంశాలపై జరుగుతున్న అసెంబ్లీ చర్చలో బీజేపీ ఎమ్మెల్యేల నిద్ర దృశ్యాలు రాజకీయంగా పెద్ద దుమారానికి దారి తీసాయి. రాష్ట్ర ప్రయోజనాలపై చర్చ జరిగే వేళ ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది

# బీఆర్ఎస్ అబద్ధాపు ప్రచారాలను తిప్పికొట్టండి



ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం కాదని, తెలంగాణ రైతాంగంపై జరిగిన జలద్రోహమని ఆయన వ్యాఖ్యానించారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును అర్థాంతరంగా వదిలేసి, కాళేశ్వరంపై మోజుతో ప్రాంతాన్ని ఎడారిగా మార్చే పరిస్థితి తీసుకువచ్చారని విమర్శించారు. ఇప్పుడు అదే బీఆర్ఎస్ ప్రాజెక్టు పూర్తయ్యిందని, నీళ్లు వచ్చేస్తున్నాయని అబద్ధాలు ప్రచారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుపై కేంద్ర జల సంఘం ఇచ్చిన తాజా సమాధానాన్ని కూడా బీఆర్ఎస్ వక్రీకరిస్తోందని సీఎం రేవంత్ ఆరోపించారు. కృష్ణా ట్రైబ్యునల్%-%2 తీర్పు వచ్చిన తర్వాతే డీపీఆర్‌ను పరిశీలిస్తామని సీడబ్ల్యూసీ చెప్పిన విషయాన్ని దాచిపెట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును ఆపేస్తోందన్న తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. వాస్తవానికి ఇది చట్టపరమైన పరిమితి అని, కేంద్ర నిబంధనలను ఉల్లంఘించి ఒక్క అడుగు కూడా వేయలేమన్న నిజాన్ని ప్రజలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. 90 టీఎంసీలతో చేపట్టిన పాలమూరు%-%రంగారెడ్డి పథకంలో 45 టీఎంసీలు గోదావరి నుంచి, మరో 45 టీఎంసీలు చిన్న నీటి వనరుల్లో ఆదా అయిన నీటిగా ప్రతిపాదించామని సీఎం గుర్తుచేశారు. గోదావరి నుంచి కృష్ణాలోకి మళ్లించే నీటి అంశం ట్రైబ్యునల్‌లో ఉన్నప్పటికీ, ఈ లోగా తాగు, సాగునీటి అవసరాలకు కనీస ప్రయోజనాలు అందించాలనే ఉద్దేశంతోనే మొదటి దశలో చిన్న నీటి వనరుల నీటిని వినియోగించుకోవాలని ప్రభుత్వం భావించిందన్నారు. అయితే ఈ అంశాన్ని కూడా బీఆర్ఎస్ కావాలని వక్రీకరిస్తోందని విమర్శించారు. గోదావరి నుంచి కృష్ణాలోకి పోలవరం ద్వారా మళ్లించే 80 టీఎంసీల నీటిలో 45 టీఎంసీలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాలూ వాటా కోరుతున్నా, ఇప్పటివరకు కృష్ణా ట్రైబ్యునల్%-%2 తుది అవార్డు ఇవ్వలేదని, ఈ పరిస్థితిలో ఏ రాష్ట్రం కూడా ఏకపక్షంగా ఆ నీటిని వాడుకునే హక్కు లేదన్నారు. ఈ సత్యాన్ని దాచిపెట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని వదులుకుంటోందన్నట్టు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కృష్ణా ట్రైబ్యునల్%-%1 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీలపై, అలాగే అదనపు కేటాయింపులపై ట్రైబ్యునల్‌లోనే తేల్చాల్సిన అవసరం ఉందని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ స్పష్టం చేసిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో పాలమూరు%-%రంగారెడ్డి డీపీఆర్‌పై తక్షణమే ఆమోదం రాకపోవడం సహజమేనని, దీనిని కాంగ్రెస్ వైఫల్యంగా చిత్రీకరించడం రాజకీయ దురుద్దేశమేనన్నారు. అయితే ప్రజల తాగునీటి అవసరాల విషయంలో తమ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడలేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన అనుమతి మేరకు 7.1 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా పనులు కొనసాగుతాయని చెప్పారు. "ప్రజలకు నీరు ఇవ్వడమే మా లక్ష్యం%'%' రాజకీయ లాభం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణ నీళ్ల హక్కులపై పదేళ్ల మోసం

తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నది జలాలు, పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై జరిగిన చర్చ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలు, గణాంకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను తీవ్రంగా ఎండగట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి లక్షా 83 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినా, కృష్ణా బేసిన్‌లో ఒక్క పూర్తి ప్రాజెక్టును కూడా రాష్ట్రానికి అందించలేకపోయారని ఆయన ఆరోపించారు. ఈ అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని, కానీ రైతులకు అవసరమైన నీటి భద్రతను మాత్రం కల్పించలేదని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ పాలకులు తెలంగాణ ప్రజల పట్ల జలద్రోహం చేశారని, వారి పాలన చరిత్రలో జలవనరుల విషయంలో ఇది మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలను సరిదిద్దే బాధ్యత ఇప్పుడు తమ ప్రభుత్వంపై ఉందని, ఆ బాధ్యతను పూర్తి చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నామని ఉత్తమ్ స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఇది రైతుల కష్టం, ప్రభుత్వ సమర్థ నిర్వహణకు నిదర్శనమని ఆయన తెలిపారు. నీటి వనరులపై భయాందోళన సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనే బీఆర్ఎస్ ప్రయత్నాలు విఫలమవుతాయని స్పష్టం చేశారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, మొత్తం 90 టీఎంసీల నీటితోనే ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. ఇందులో మైనర్ ఇరిగేషన్ సేవింగ్స్ ద్వారా 45 టీఎంసీలు, గోదావరి జలాల డైవర్షన్ ద్వారా మరో 45 టీఎంసీలు వినియోగించనున్నామని తెలిపారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వమే గతంలో జారీ చేసిన జీవో ప్రకారమేనని, 2022లో అప్పటి ప్రభుత్వమే ఈ విధానాన్ని అంగీకరించిందని గుర్తుచేశారు. అయినా ఇప్పుడు అదే అంశాన్ని వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 2014 నుంచి 2023 మధ్యకాలంలో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సుమారు 1200 టీఎంసీల కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోయిందని ఉత్తమ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఉమ్మడి రాష్ట్ర కాలంతో పోలిస్తే బీఆర్ఎస్ పాలనలోనే కృష్ణా జలాల దోపిడీ ఎక్కువగా జరిగిందని, అయినా అప్పటి ప్రభుత్వం ఏపీ అక్రమ ప్రాజెక్టులపై ప్రశ్నించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకు హైడ్రాలజీ క్లియరెన్స్, పర్యావరణ అనుమతులు, ఇరిగేషన్ ప్లానింగ్ క్లియరెన్స్, అంతర్రాష్ట్ర అనుమతులు ఏవీ లేకుండానే పనులు ప్రారంభించారని, జూరాల నుంచి ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చడం ద్వారా తీరని నష్టం జరిగిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మోజుతో కుట్రపూరితంగా పాలమూరు ప్రాజెక్టును పక్కన పెట్టారని, ఫలితంగా వ్యయం భారీగా పెరిగి ఇప్పుడు దాదాపు 80 వేల కోట్ల రూపాయలకు చేరిందన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం: సీఎం చంద్రబాబు

సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి.



# ఆపరేషన్ సిందూర్‌పై చైనాకు వంత పాడిన పాక్

చైనాకు వంత పాడుతూ పాకిస్థాన్ చేసిన తాజా వ్యాఖ్యలు ఆపరేషన్ సిందూర్‌పై అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తున్నాయి. భారత్%-%పాక్ మధ్య జరిగిన సైనిక ఉద్రిక్తతలను తగ్గించడంలో చైనా కీలక పాత్ర పోషించిందన్న బీజింగ్ వాదనను పాకిస్థాన్ అధికారికంగా సమర్థించడమే దీనికి కారణం. శాంతి స్థాపన కోసం చైనా దౌత్యం పనిచేసిందని పాక్ బహిరంగంగా చెప్పడం గమనార్హంగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాకిస్థాన్ మధ్య చెలరేగిన ఉద్రిక్తతలను తగ్గించడంలో తాము కీలకంగా వ్యవహరించామని చైనా ఇప్పటికే పేర్కొనగా, తాజాగా ఆ వాదనకు పాక్ మద్దతు పలికింది. పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి తాహిర్ అంద్రాబి శనివారం మాట్లాడుతూ, భారత్%-%పాక్ ఘర్షణలు జరుగుతున్న సమయంలో చైనా నిరంతరం పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరిపిందని వెల్లడించారు. ముఖ్యంగా మే 6 నుంచి మే 10 వరకు చైనా తమతో టచ్‌లో ఉందని, ఘర్షణలకు ముందు, ఆ తరువాత కూడా భారత్‌తో చైనా సంప్రదింపులు జరిపి ఉండవచ్చని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలన్నీ కలిపి చూస్తే, చాలా సానుకూల వాతావరణంలో ఉద్రిక్తతలు తగ్గించడంలో చైనా కీలక పాత్ర పోషించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో శాంతి, భద్రతను కాపాడేందుకు చైనా దౌత్యం దోహదపడిందన్న చైనా వాదన పూర్తిగా సరైనదేనని తాహిర్ స్పష్టం చేయడం విశేషం. ఈ వ్యాఖ్యలకు నేపథ్యంగా మంగళవారం బీజింగ్‌లో జరిగిన ఒక సింపోజియం ఉంది. ఆ సమావేశంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2025లో చైనా మధ్యవర్తిత్వం వహించిన అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతల జాబితాలో భారత్%-%పాక్ ఘర్షణ కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో అనుమానాలకు దారితీయగా, ఇప్పుడు పాకిస్థాన్ అదే నిజమని బహిరంగంగా ఒప్పుకోవడం ద్వారా చైనాకు వంత పాడినట్లయ్యింది. అయితే ఈ అంశంపై భారత్ వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంది. గతేడాది మే నెలలో పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణను ఇరుదేశాల సైన్యాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ద్వారానే పరిష్కరించుకున్నామని భారత్

# మెక్సికోలో 6.3 తీవ్రత భూకంపం

అధికారులు వెల్లడించారు. శనివారం చోటుచేసుకున్న ఈ ప్రకంపనలతో మెక్సికోలోని పలు ప్రాంతాలు ఒక్కసారిగా వణికిపోయాయి. భూకంపం రావడంతో ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య సముదాయాల్లో ఉన్న ప్రజలు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. కొన్ని ప్రాంతాల్లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ భూకంప కేంద్రం మెక్సికో గెరేరో రాష్ట్రంలోని అకాపుల్కో సమీపంలో గుర్తించారు. భూకంప కేంద్రం భూమికి సుమారు 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనలు గెరేరో రాష్ట్రంతో పాటు దక్షిణ, మధ్య మెక్సికో ప్రాంతాలపై కూడా ప్రభావం చూపినట్లు సమాచారం. ముఖ్యంగా అకాపుల్కో, మెక్సికో సిటీ పరిసర ప్రాంతాల్లో భూకంప తీవ్రత ఎక్కువగా అనుభవించారని స్థానికులు చెబుతున్నారు. తీవ్ర ప్రకంపనల కారణంగా పలుచోట్ల భవనాల్లో స్వల్ప పగుళ్లు ఏర్పడ్డాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కొన్ని పాత భవనాలు కొద్దిగా దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం అందగా, మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. అయితే పూర్తి స్థాయి ప్రాణ, ఆస్తి నష్టం వివరాలను ఇంకా అంచనా వేస్తున్నామని అధికారులు వెల్లడించారు. భూకంపం అనంతరం విద్యుత్ సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా నిలిచిపోయాయని సమాచారం. భూకంపం సంభవించిన వెంటనే మెక్సికో ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక యంత్రాంగం, అగ్నిమాపక దళాలు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉన్నారా అనే కోణంలో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ అవసరమైన సహాయ చర్యలు అందిస్తున్నారు. ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో నూతన సంవత్సరం సందర్భంగా మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సమయంలోనే భూకంపం రావడం కలకలం రేపింది. ప్రకంపనలతో హెచ్చరిక సైరన్లు మోగడంతో ప్రెస్‌మీట్‌ను తక్షణమే నిలిపివేశారు. భద్రతా సిబ్బంది అధ్యక్షురాలితో పాటు జర్నలిస్టులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొద్దిసేపటి తర్వాత పరిస్థితి సద్దుమణగడంతో సమావేశాన్ని మళ్లీ కొనసాగించారు. మెక్సికో భూకంపాలకు అత్యంత సున్నిత ప్రాంతంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశం. గతంలో 1985, 2017 సంవత్సరాల్లో వచ్చిన భారీ భూకంపాలు వేలాది మంది ప్రాణాలు తీసి, అపార ఆస్తి నష్టం కలిగించాయి. ఈసారి భూకంప తీవ్రత తక్కువగా ఉండడంతో ప్రాణ నష్టం పరిమితంగా ఉన్నప్పటికీ, ఆస్తి నష్టం మాత్రం గణనీయంగా జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# డ్రగ్స్ తీసుకుంటూ.. పోలీసులకు చిక్కిన ఎమ్మెల్యే కుమారుడు!

అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నగరంలోని నానక్‌రామ్‌గూడలో ఈగల్ టీమ్ తనిఖీలు నిర్వహిస్తుండగా.. సుధీర్ రెడ్డి పట్టుబడ్డాడు. నానక్‌రామ్‌గూడలో కొందరు డ్రగ్స్ తీసుకుంటున్నట్టు ఈగల్ టీమ్, నార్సింగి పోలీసులు సమాచారం వచ్చింది. వెంటనే అప్రమత్తమై సంయుక్త ఆపరేషన్ నిర్వహించి.. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. సుధీర్ రెడ్డితో పాటు మరొకరికి డ్రగ్స్ పరీక్ష చేయగా.. పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో సుధీర్ రెడ్డిని అరెస్టు చేసి.. డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన్ను పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ కేసు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# హెచ్ బి కాలనీ కార్పొరేటర్ బిజెపి టికెట్ శశికళకే ఇవ్వాలి

కుషాయిగూడ, జనవరి 3 (నవతరం): కాప్రా సర్కిల్ హౌసింగ్ బోర్డ్ కాలనీ బిజెపి కార్పొరేటర్ టికెట్లు భాగవతలకే టికెట్టు ఇవ్వాలని హౌసింగ్ బోర్డ్ డివిజన్ బిజెపి కార్యకర్తలు మహిళలు అని వర్గాల ప్రజలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. భగవతుల శశికళ హౌసింగ్ బోర్డ్ డివిజన్లో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా బిజెపి పార్టీ సీనియర్ నాయకురాలిగా డివిజన్లో సర్కిల్లో ఎన్నో కార్యక్రమాలు చేసి ప్రజల ఖాదరభిమానాలు చురకొన్నారు బిజెపి నాయకత్వం వద్ద ఆమెకు మంచి పేరు ఉంది కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ఆమె కీలక పాత్ర వహిస్తుంది. ఉప్పల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసింది పార్లమెంట్ ఎన్నికల్లో ఈటల రాజేందర్ గెలుపు కోసం ప్రజల మధ్య ఉండి ఆయన గెలుపుకు ఎంతో శ్రమించింది అని వర్గాల ప్రజలను బిజెపి కార్యకర్తలను కలుపుకపోవడంలో శశికళ దిట్ట హౌసింగ్ బోర్డ్ డివిజన్లో భాగవతుల శశికళకు ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది ఆమె అందరికీ సుపరిచితమే ప్రజలకు ఏదైనా



ఆపద వస్తే నేను ఉన్నానని అక్కున చేర్చుకొని ఆపద్బాంధవుడు లాగా ఉంటుంది. భాగవతుల శశికళకు హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ టికెట్ ఇచ్చినట్లయితే గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి పార్టీ వర్గాల ద్వారా విశ్వసనీయమైన సమాచారం ఎప్పుడు ఎన్నికలప్పుడే రాజకీయ నాయకులు ప్రజల మధ్య కనబడతారు కానీ భాగవతుల శశికళ ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుంది ఏ ఏ వేళలో ఇంటికి వెళ్లిన ఆ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ చూపుతుంది మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ వారి దగ్గరికి వెళ్లి హౌసింగ్ బోర్డు డివిజన్ కోసం ఎన్నో పథకాలను తేవడంలో శశికళది కీలక పాత్ర రానున్న కార్పొరేటర్ ఎన్నికలలో భాగవతుల శశికళకు టికెట్టు బిజెపి అధిష్టానము ఇచ్చినట్లయితే నూరుకు నూరు శాతంగా గెలిపించుకొని బిజెపి అగ్రనాయకత్వానికి హౌసింగ్ బోర్డు డివిజన్ నుండి గిఫ్టుగా ఇస్తామని డివిజన్ ప్రజలు పార్టీ కార్యకర్తలు అంటున్నారు ఆ ఎన్నికలు ప్రకటించక ముందే ఎన్నికల వేడి వేడెక్కింది జనరల్ స్థానంలో పోటీ చేయనున్నట్లు తెలుస్తుంది గతంలో కూడా కాప్రా సర్కిల్లో మహిళ నేతగా మంచి పేరు ఉంది.





## హ్యాపీ బర్త్ డే అడ్వకేట్ కమలాకర్

కుత్బుల్లాపూర్, నవతరం: నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు హెచ్ ఏ ఎల్ కాలనీ వాస్తవ్యులు అడ్వకేట్ కమలాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి. ఈ కార్యక్రమంలో రావుల పృథ్వి, తెలంగాణ సాయి, భరత్ కుమార్, మురళీకృష్ణ, మహేందర్ రెడ్డి, శంకర్ నాయుడు, మూసాఖాన్ మంజునాథ్, జునేద్, పర్వేజ్, ఫర్జానా బేగం, సాజిదా బేగం తదితర నాయకులు పాల్గొన్నారు.

# పలాసలో ఇద్దరు మాజీమంత్రులు కలయిక

**డాక్టర్ అప్పలరాజు నివాసానికి వెళ్లినచరాష్ట్ర సీనియర్ మాజీమంత్రి ‘ ధర్మాన‘**

**ఒకరికొకరు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్న వేళ**

**అసంఖ్య కంగా తరలివచ్చిన వైయస్సార్సీపిముఖ్య నాయకులు**





నవతరం, పలాస: రాష్ట్ర మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇటీవల ఒడిస్సా రాష్ట్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమం చూసుకొని శ్రీకాకుళం బయలుదేరి వెళ్తుండగా మార్గ మధ్యలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నివాసానికి వెళ్లి ఆతిథ్యాన్నిస్వి కరించారు. ఈ సందర్భంగా ఇద్దరు మాజీ మంత్రులు పిచ్చాపాటిగాకొద్దిసేపు తాజారాజకీయ పరిస్థితి గురించి చర్చించుకున్నారు. ఈచర్చ బహుశా నేడు కీలక అంశముగా మారిన పలాస జిల్లా కేంద్ర న్యాయమైన సమస్యకు మద్దతు తెలిపి గత ప్రభుత్వం ప్రకటించిన న్యాయమైన జిల్లాల పునర్విభజన లో భాగముగా పలాస కేంద్రముగా నాలుగు నియోజకవర్గాలను కలుపుకొని ఒక జిల్లాగా చేయడం అవసరముఅనివార్యమైనది. న్యాయమైనదిగా గత ప్రభుత్వం గుర్తించిన నేటి ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలోమరిమూడు జిల్లాలనుఅదనముగా ప్రకటించిగతం లోఏర్పడినటువంటి పలాస నియోజకవర్గం నేడు ప్రకటనలో కనిపించకపోవడందాగి ఉన్న రాజకీయ కుట్రను సేదించి పూర్తిస్థాయిలో ఆ నాలుగు నియోజకవర్గాల ప్రజల పక్షాన బాధ్యతలు తీసుకొని వారి రాజకీయ అనుభవాలను పరపతినిఉపయోగించి వారికున్న జన బలాన్ని ప్రజల పక్షముగా ప్రజలతో మమేకమై సామ వేద దాన దండోపాయాలు ద్వారా నైనా పలాస కేంద్రముగా జిల్లా ఏర్పాటు ఆవశ్యకత కోసం ఖచ్చితముగా నిర్ణయం తీసుకొని ఉంటారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకరికి ఒకరు నూతన ఆంగ్ల సంవత్సర శు భాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు వైఎస్ఆర్సిపికి చెందిన పలువురు నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొద్దిసేపు ఆహ్లాదకర వాతావరణంలో వైసీపీ శ్రేణుల్లో జోష్ కనిపించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు యాదవ్, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగసాయి కృష్ణ యాదవ్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, వైయస్ఆర్సీపీ మహిళా నేత సుజాత పండ, వైఎస్ఆర్సిపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, మందస మండల యువజన నేత సేనాపతి కిషోర్, కర్రీ గోపాల్, రాపాక చిన్నారావు, అందాల శేషగిరి, పాలిన శ్రీనివాస్, దువ్వాడ మధుకేశ్వరరావు, ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, బాడ జగన్నాయకులు, మజ్జి హేమ రాజు, నర్తు వెంకటరమణ , మల్ల సురేష్, దువ్వాడ రవి, పైల చిట్టిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఆశిద్దాం ఉత్తర శ్రీకాకుళం జిల్లాలోఇవూరుమాజీ మంత్రుల ఆత్మీయ కలయిక పార్టీలోనూతనఉత్తేజం కలిగించి కూటమిప్రభుత్వం జిల్లాల విభజనలో శ్రీకాకుళం జిల్లాకు ఉత్తర శ్రీకాకుళానికిపలాస కేంద్రముగా ఏర్పడిన జిల్లాను కూడా పరిగణలోకి తీసుకోకుండా చేసిన రాజకీయ కుట్ర ను సేదించి న్యాయం కోసం చేసే పోరాటంలో ప్రతిపక్ష పాత్ర కీలకంగా ఉంటుందని ఉండాలని ఆకాంక్షిస్తున్న నాలుగు నియోజకవర్గాల ప్రజలమనోబిస్టాం నూతన పలాస కేంద్రముగా జిల్లా ఏర్పాటు నెరవేరుతుందని. దీర్ఘకాల కష్టాల నుండి విముక్తి దొరుకుతుందని.

## హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలి : పట్నం మహేందర్ రెడ్డి

**మండలి ప్రత్యేక ప్రస్తావనలో.. మహేందర్ రెడ్డి మండలిలో మహేందర్ రెడ్డి హోంగార్డు సమస్యపై ప్రభుత్వానికి చూసిన**



నవతరం :తెలంగాణ: ప్రభుత్వం హోం గార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.....!..చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అధ్యక్షతన సాగిన శాసన పరిషత్తు 25 వ సమావేశాల మూడవ రోజు ప్రశ్నోత్తరాల సమయం తరువాత సాగిన ప్రత్యేక ప్రస్తావన లో ఆయన హోం గార్డుల సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 14,000 మంది హోంగార్డులు పోలీస్ శాఖలో పనిచేస్తున్నారని చెప్పారు. పోలీస్ శాఖ లోని ఉన్నతాధికారులు మొదలు కానిస్టేబుల్ వరకు ఉద్యోగుల తో కలిసి వారు అనునిత్యం శాంతి భద్రతల కోసం తపిస్తూ విధులను నిర్వహిస్తుంటారని చెప్పారు. అసలు పోలిసు శాఖ లో ముందుండి పని చేసేది హోంగార్డు లేనని ఆయన అన్నారు. ఇలా కష్టపడే హోంగార్డులు పని పూర్తిస్థాయిలో పోలీసు వారితో సమానంగానే ఉన్నను వేతనాలు.ఇతర ప్రభుత్వ ద్వారా అందే సదుపాయాల పొందడం అరకొరగానే చాలీచాలని వేతనాలు సదుపాయాలు భవిష్యత్తు భద్రత కూడా కొరవడిందని ఆయన మానవతదృక్పథముతో సభలో తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులు తో కష్టాల పాలవుతున్నారని ఆయన చెప్పారు. చివరకు వారి కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఆ పరిస్థితిలో సైతం వారు కష్టపడుతుంటే పట్టించుకునే వారు కరువై నట్లు వాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో వారికి ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ద్వారా కోరుతున్నట్లు ఆయన వివరించారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర మంత్రిహజరుద్దీన్ హోం గార్డుల సమస్యలను పరిష్కరిస్తామని అందుకు సీఎంకు నివేదిస్తాననిహామీ ఇచ్చారు. ఆశిద్దాం తెలంగాణ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం న్యాయమైన అతి సున్నితమైన అంశాలను హోంగార్డుల దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చేసి న్యాయం చేస్తుందని.

# సావిత్రి బాయ్ ఫూలే స్ఫూర్తితో మహిళలు రాణించాలి

**::: మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి**



కుత్బుల్లాపూర్, నవతరం: సంఘ సంస్కర్త, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ ఫూలే గారి 192 జయంతి సందర్భంగా నేడు మక్దుమ్ నగర్ సిపిఐ కార్యాలయం లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి హైమావతి మాట్లాడుతూ నాడు స్త్రీ విద్య ను నిరాకరించిన బ్రాహ్మణ మనువాదులను ఎదిరించి స్త్రీలకు విద్యను అందించాలనే ధృడ నిశ్చయంతో ప్రాణాలను లెక్కచేయ్యకుండా విద్యను అందించిందని అదే స్ఫూర్తితో నేటి మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు. మహిళా సమాఖ్య జిల్లా అ ధ్యక్షురాలు హైమావతి, మహిళా సమాఖ్య నాయకురాలు రజిత పటేల్, లలిత, మహే శ్వరి, చంద్రకళ, బేబీ, నిర్మల, సుజాత, లక్ష్మి, ఉమా, అక్షర, స్రవంతి, అక్షయ, పాల్గొన్నారు.


## ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051. 9391221697

**చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం**

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, భోజనం, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు. బస్‌పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్న తంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మంచి మార్కులు వచ్చిన అనాథ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజ్‌మెంట్ తరవున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాథ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబంధించిన మెమో. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది). తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.ఆర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్‌పోర్టుసైజు ఫోటోలను పోంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120

## ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్ | THE HOME FOR ORPHAN STUDENTS

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటెక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్‌పాస్, సౌకర్యాలతో

SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation
Free Meals
Free Bus Pass
Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు.

For Addmissions Please Contact the Address Mentioned Above

Cell: 9391221697

# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరాలి



### ::: కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్







రంగారెడ్డి జిల్లా, నవతరం: శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ బూత్ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం పటేల్ కుంట పార్క్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీకి అసలైన బలం బూత్ స్థాయి కార్యకర్తలేనని పేర్కొన్నారు. ప్రతి బూత్‌ను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేస్తే విజయం తప్పకుండా మనదేనని విశ్వాసం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి బూత్ స్థాయి నుంచే బలమైన వ్యవస్థ అవసరమని చెప్పారు. ప్రతి కార్యకర్త ప్రజలతో నిత్యం అనుసంధానంగా ఉండాలని, శేరిలింగంపల్లిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్, కృష్ణంరాజు ,సీనియర్ నాయకులు బాల్ద అశోక్, నవీన్ గౌడ్, వెలగల శ్రీనివాస్, సీతారామరాజు, వేణుగోపాల్ యాదవ్, వీరాచారి, ఎం కే దేవ్ ,శేషయ్య, బాగాని శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాగరాజ్ , సునీల్ రెడ్డి , కృష్ణ , వీరు యాదవ్, అంబదాస్ , బాబు, సైదుల్లా ఖాన్, భాష, చందు, సైదమ్మ, జ్యోతి, బాలకృష్ణ, నర్సింగ్, శేఖర్ డివిజన్ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.











# సావిత్రిబాయి బాటలో మనమందరం నడవాలి



కుత్బుల్లాపూర్, నవతరం: భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా... సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ తెలుగుతల్లి నగర్ లో కళాకారుడు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేమ్స్. అనంతరం వారు మాట్లాడుతూ భారత తొలి ఉపాధ్యాయురాలు పురుషులు స్త్రీలు సమానత్వంగా ఉండాలని విద్య అందరికీ అందాలని కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త వారి యొక్క బాటలో మనందరం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, వెంకటస్వామి, తారా సింగ్ నాయక్, శ్యామ్, ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి, బద్రి, నారాయణ రాధాకృష్ణ, రమేష్, నిరంజన్, లక్ష్మణ్, శ్యామ్, అలీ బాయ్ మహిళ నాయకులు శీలం కుమారి, రాణి, త్రివేణి, నర్మదా, నాగలక్ష్మి, జైశ్రీరామ్ నగర్ కమిటీ సభ్యులు, మైత్రినగర్ వాసులు, ఆర్జికే వాసులు పాల్గొన్నారు.











## డ్రగ్స్ వ్యతిరేక చైతన్యం పేరుతో విద్యార్థుల జీవితాలతో రాజకీయ ప్రయోగమా?

నవతరం(ఇచ్ఛాపురంలికోటబొమ్మాలి) : డ్రగ్స్‌పై చైతన్యం కల్పిస్తా మంటూ జిల్లా నుంచి ఇంటర్ విద్యార్థులను సుదూర ప్రాంతమైన ఇచ్ఛాపురం నకు తరలించిన కూటమి ప్రభుత్వ నిర్ణయం తీవ్ర వివాదాస్పదంగా మారింది. అమ్మాయిలను తల్లిదండ్రుల అనుమతి లేకుండా తీసుకువెళ్లడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధ్యాపకులకు వరుసగా ఫోన్ కాల్స్ చేసి నిలదీశారు. "…..!..మా పర్మిషన్ లేకుండా పిల్లలను ఎలా తీసుకువెళ్తారు?" అంటూకోపోద్రేకంతో మాట్లాడిన తల్లిదండ్రులు. ఈ వ్యవహారానికి పూర్తిగా కూటమి ప్రభుత్వాన్నే బాధ్యులుగా నిలబెట్టారు... ఇదిలా ఉండగా, ఆర్టీసీ బస్సుల లేమితో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడగా, ఇంధనం తదితర ఖర్చుల భారం మోపుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంపై విద్యావేత్తలు, వృద్ధులు మండిపడ్డారు…..!.. పదేపదే రాజకీయ ప్రాబల్యం పెంచు కునే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి……!.. తీరా ఉదయం 12.30 కి మీటింగ్ అని సాయంత్రం 5 గంటల సమయానికి మంత్రులు, రాజకీయ నాయ కులు రావడం తో మీటింగ్ ఆలస్యమై పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది……!..పరీక్షలు దగ్గరపడు తున్న వేళ విద్యార్థు లను జిల్లా సరిహద్దు ప్రాంత మైన ఇచ్ఛాపురంకు తీసుకు వెళ్లి విద్యార్థుల జీవితాలతో ఆట్లాడుకోవడం నేతల మన్ననల కోసం అధికార యంత్రాంగం కళాశాలల యాజమాన్యం పై ఒత్తిడి తేవడం ఎంత వరకు సమంజసమనితల్లి దండ్రులుప్రశ్నిస్తున్నారు……!.. ఒకవైపు తల్లిదండ్రుల ఆగ్రహం, మరోవైపు అధికా రుల ఒత్తిళ్లతో విద్యాసంస్థల యాజమాన్యాలు 'కుడితిలో పడిన ఎలక' చందాన మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి……!.. డ్రగ్స్‌పై చైతన్యం అవసరమేనన్నా, అందుకు పార్టీ శ్రేణులు ప్రజలను భాగస్వాములుగా చేర్చి చైతన్యం చేయాలి తప్ప విద్యార్థిని విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలకు సుధీర ప్రాంతమైన ఇచ్ఛాపురం ప్రాంతానికి తరలించడం ఎంతవరకు న్యాయమని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు సామాన్యుల సైతం విస్తుర పోతున్నారు…..!.. విద్యార్థుల భద్రత, భవిష్యత్తు, చదువులపై ఈ స్థాయిలో విద్యాబోధన నిర్లక్ష్యం ఎంతవరకు సమంజస మన్న ప్రశ్నలుఇప్పుడు ప్రతిచోట చర్చనీయంశంగా మారింది….!.. అసలే విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురిగై సజావుగా సాగని పరిస్థితులలో ఒకవైపు హాస్టల్ విద్యార్థుల వసతి భోజన విషయాలలో జరుగుతున్న నిర్లక్ష్యము. మరోవైపు విద్యావ్యవస్థలో కూడా ఉన్నదానికి చెప్పుకుంటున్న తరుణములుఈటువంటి సంబంధం లేని పరిస్థితులలో చప్రచారాలు మిన్నుచ వాస్తవాలు సున్న అన్నట్టు ఉన్నది .నేటి కూటమి సర్కారులోని అన్ని విభాగాలలోని పరిపాలన ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలకు ముందుకు వచ్చి విద్యార్థినీ విద్యార్థులను అందులో భాగస్వామ్యులగా చేయడం సరైనది కాదని రాజకీయ పండితులు అభ్యుదయవాదులు మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఆశిద్దాం రానున్న కాలంలోనైనా ప్రభుత్వం ఇటువంటి అసంబద్ధమైన నిర్ణయాలను విడిచిపెట్టి పరిపాలనపై దృష్టి పెట్టి పాలన సజావుగా సాగుతుందని.

# అర్ధం తెలుసుకుంటూ చిత్తశుద్ధితో చేసేది పూజ

గురుస్వామి ఆదేశించిన మీదట భక్తురాలు ఆదిత్యహృదయం స్తోత్రాన్ని రోజూ తాను పఠించే విధంగా గబ గబా చెప్పేసారు. ఎటువంటి తడబాటూ లేదు..ఒక్క అక్షరమూ తప్పు పోలేదు..మొత్తం ముప్పై ఒక్క శ్లోకాలూ గడ గడా చెప్పేసారు..రెండు మూడు నిమిషాల్లోనే పూర్తి స్తోత్రం చెప్పడం అయిపోయింది.ఆదిత్య హృదయం స్తోత్రం విన్న గురుస్వామి ఆ భక్తురాలు వైపు చూసి..ఒకింత అసహనంగా..“ఏమిటమ్మా ఆ వేగం?..అమ్మా!..నువ్వు చదివిన స్తోత్రం నీకు అర్ధమైందా?..ఆ ఆదిత్యుడు కూడా ఈ వేగం అందుకోలేడమ్మా..ఇలా రోజూ పారాయణం చేస్తే ప్రయోజనం వుందా తల్లీ!..తపశ్శక్తి సంపన్నులైన మహర్షుల నోటి నుంచి దేవభాష అయిన సంస్కృతంలో బీజాక్షర సహితంగా రూపుదిద్దుకున్న స్తోత్రాన్ని..నువ్వు ఒక్క క్షణంలో వల్లె వేసావే.. ఆ మంత్రాల్లోని సుస్వరమూ..సంధులూ.. సమాసాలూ..ఒక నియమానుసారంగా వుండి ఉచ్ఛారణలో ఆ మంత్ర శక్తి ప్రాణం పోసుకుంటుంది.ఆ మంత్రోచ్ఛారణే మనం పూజించే దైవాన్ని నామరూపాలతో మన హృదయానికి సాక్షాత్కరింపచేసే ఉత్తమ మార్గం అవుతుంది.ఎంతో మహిమాన్వితమైన ఆదిత్యహృదయ స్తోత్రం అగస్త్య మహాముని విరచితం.వాల్మీకి మహర్షి వ్రాసిన ఆదికావ్యం రామాయణం లో చెప్పబడింది..అటువంటి స్తోత్రాన్ని నువ్వు ఎంత తక్కువ సమయంలో అప్పచెప్పుతానా అన్నట్లు చెప్పేసావే..ఇది కాదు పద్ధతి!..“ అన్నారు.“ఒక స్తోత్రాన్ని చేసేటప్పుడు..అందులోని ప్రతి అక్షరము..సంధి..సమాసము..దానిలోని అర్ధమూ..స్పష్టమైన ఉచ్ఛారణతో.. మన మనసుకు తెలుసుకుంటూ చేస్తే..ఆ మంత్రాధి దేవతకు నిజమైన పూజచేసినట్లు..అంతేకానీ..ఇప్పుడు నువ్వు చదివినట్లుగా..ఇదిగో, ఇన్ని నిమిషాల లోపు ఈ స్తోత్రం చదవడం అయిపోవాలి అని లెక్క పెట్టుకొని చేసేది పూజ కాదమ్మా..అసలు నీ మనసంతా ఎంత సమయంలో పూర్తి చేసామనే విషయం మీద కేంద్రీకృతమైనప్పుడు ఇక భగవంతుడి గురించిన చింత ఎక్కడుంది?..కొద్దిసేపు పూజ చేసినా..ఏకాగ్రచిత్తంతో భగవంతుడిని సాక్షాత్కరించుకునే విధంగా చేయాలి..చిత్తశుద్ధి ముఖ్యం..ఇక మీదట నువ్వు ఏ స్తోత్రాన్ని చేసినా..మెల్లిగా ఆ స్తోత్ర అర్ధాన్ని ఆకళింపు చేసుకుంటూ..ఆ దేవీ దేవుళ్ళ రూపాలను మనసులో ప్రతిష్టించుకొని చేయి..ఫలితం ఉంటుంది..““అహంకారం తొలిగిపోనంతవరకూ..మనసు వాసనారహితం కానంతవరకూ..బ్రహ్మజ్ఞానం గోచరం కాదు..అందుకు సద్గురు కృప ఉండాలి తల్లీ!..ఆత్మ సర్వ జీవులలోనూ వ్యాపితమై ఉంటుందని అందరూ చెపుతారు..కానీ ఆ ఆత్మతత్వాన్ని ఎవరూ ఇతమిద్ధంగా వర్ణించలేరు..ఆత్మ సాక్షాత్కారమూ సులభంగా పొందలేరు..గురువు





అనుగ్రహమొక్కటే జ్ఞానాన్ని పొందే మార్గాన్ని చూపిస్తుంది..సద్గురువుల, సాధు సత్పురుషుల సాంగత్యం తోనే బ్రహ్మ జ్ఞానాన్ని పొందగలరు..నిత్య నైమిత్తిక కర్మలు యధావిధిగా ఆచరించాలి..శుద్ధమైన మనసుతో, సంస్కారయుతంగా కర్మలను చేయాలి..అని ఆయన బోధించారు.

**యం.వి.రామారావునవతరం:విజయవాడ:**

# 3వేల గజాల పార్కు స్థలాలను కాపాడిన హైడ్రా






కూకట్పల్లి, నవతరం: కూకట్‌పల్లి పరిధిలోని 3 వేల గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు పార్కులను హైడ్రా శనివారం కాపాడింది. ఇలా కాపాడిన భూమి విలువ రూ. 35 కోట్ల వరకూ ఉంటుంది. భాగ్యనగర్ ఫేజ్ 3 కాలనీలో రెండు పార్కులు కబ్జాకు గరయ్యాయని హైడ్రా ప్రజావాణికి అక్కడి నివాసితుల సంక్షేమ సంఘం ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వివిధ శాఖలతో హైడ్రా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సర్వే నంబరు 197తో పాటు 200లలో 36 ఎకరాలలో భాగ్యనగర్ ఫేజ్ 3 పేరిట హుడా అనుమతి పొందిన లే ఔట్ 1987లో ఏర్పడింది. 357 ప్లాట్లతో ఏర్పడిన ఈ కాలనీలో రెండు పార్కులు ఆక్రమణకు గురయినట్టు గుర్తించారు. 2 వేల గజాల పార్కులో సగం వరకూ కబ్జా అవ్వగా.. ఎకరం విస్తీర్ణంలో ఉన్న పార్కులో వెయ్యి గజాల వరకూ ఆక్రమణకు గురైనట్టు పేర్కొంటూ నివేదిక సమర్పించారు. ఈ నివేదిక మేరకు హైడ్రా కమిషనర్ ఆదేశాలతో శనివారం ఈ ఆక్రమణలను అధికారులు తొలగించారు. రెండు పార్కుల చుట్టూ ఫెన్సింగ్ వేసి పార్కు స్థలాలుగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రాణవాయువును అందించే పార్కులను కాపాడిన హైడ్రాకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి ప్రయాణం.. ప్రైవేటు బస్సుల్లో ఛార్జీల బాదుడు!

### హైదరాబాద్ నుంచి విజయవాడకు టికెట్ ధర గరిష్టంగా రూ. 4,000 వరకు పెంపు

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలుకాకముందే ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు టికెట్ ధరలతో ప్రయాణికులను బెంబేలెత్తిస్తున్నాయి. పండగ కోసం సొంతూళ్లకు వెళ్లే వారి అవసరాలను ఆసరాగా చేసుకుని అడ్డగోలుగా ఛార్జీలు పెంచేస్తున్నాయి. రవాణా శాఖ నిబంధనలను బేఖాతరు చేస్తూ అప్పుడే ‘పండగ దందా’కు తెరలేపాయి. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు రూ. 700 గా ఉండే బస్సు ఛార్జీని.. పండగ వేళ రూ. 2,700 నుంచి రూ. 4,000 వరకు పెంచేశారు. రైళ్లలో రిజర్వేషన్లు దొరకకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు. దీన్ని సొమ్ము చేసుకుంటున్న ట్రావెల్స్ యాజమాన్యాలు సీటు ఉన్న స్థానాన్ని బట్టి (ముందు, మధ్య, వెనుక) వేర్వేరు ధరలు వసూలు చేస్తూ ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్నాయి. కేవలం ఆదాయమే లక్ష్యంగా ప్రైవేటు బస్సులు ఇష్టానుసారంగా రోడ్లపైకి వస్తున్నాయి. ఇటీవల వరుస ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, డ్రైవర్ల అనుభవం, బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రమాదాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ముందస్తుగా రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి కఠినంగా వ్యవహరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.





# కొండగట్టులో పవన్ కళ్యాణ్ పర్యటన

### రూ.35.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





జగిత్యాల, జనవరి 3 : ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శనివారం ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానాల (టిటిడి) సహకారంతో రూ.35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న దీక్ష విరమణ మండపం మరియు 96 గదుల వసతి సముదాయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి సభ్యులు పవన్ కళ్యాణ్‌తో కలిసి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా జేఎన్టీయూ హెలిప్యాడ్‌కు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు

ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

**పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు**

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, కొండగట్టు ఆంజనేయ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని, స్వామి కృప వల్లే తనకు పునర్జన్మ లభించిందని పేర్కొన్నారు. ఆలయ అధికారులు గతంలో అభివృద్ధి అవసరాలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే తాను సహకారం అందిస్తానని మాట ఇచ్చినట్లు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆలయ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. గిరి ప్రదక్షిణ మార్గాన్ని మరింత సౌకర్యవంతంగా చేయాల్సిన అవసరం ఉందని, అవసరమైతే తానే స్వయంగా కరసేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా తన వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి పాలక మండలికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ :**

ఉత్తర తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రావడం, టిటిడి ద్వారా రూ.35.19 కోట్ల నిధులు అందించడం చారిత్రక ఘట్టమని అన్నారు. దీక్ష విరమణకు వచ్చే భక్తులకు వసతి సమస్యలు లేకుండా ఉండేందుకు 96 గదుల సముదాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వం తరఫున కూడా మరిన్ని నిధులు కేటాయించి కొండగట్టు ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ :**

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తెచ్చి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు బి. ఆనందసాయి, బి. మహేందర్ రెడ్డి, టిటిడి ఎల్‌ఏసీ చైర్మన్ ఎన్. శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, ఆలయ ఈవో, జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్



# విశాఖపట్నంలో కొత్తగా 4 రోడ్లు..

విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ఏడు కీలక రహదారులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించడంతో, ఈ ప్రాజెక్టులను త్వరగా అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. అటవీ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. టీడీఆర్‌ల ప్రక్రియను వేగవంతం చేస్తూ, విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేలోపే.. ఈ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. నేరెళ్లవలస-తాళ్లవలస, వేపగుంట-పినగాడి, అడవివరం-శొంఠ్యాం, బోయపాలెం-కాపులుప్పాడ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని విమానాశ్రయ అధికారులు సూచించారని పేపర్కొన్నారు. అడవివరం-శొంఠ్యాం రోడ్డు నిర్మాణంలో అటవీశాఖకు చెందిన భూములున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి కలెక్టర్‌తో సంప్రదింపులు జరుపుతారు. గుత్తేదారులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే, జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోడ్డు పనులను పర్యవేక్షించడానికి ఒక ఏఈని బాధ్యుడిగా నియమిస్తారు. టీడీఆర్‌లను అందించే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక ప్రత్యేక బృందం పనిచేస్తుంది.విశాఖపట్నం చుట్టుపక్కల 8 జిల్లాలను అభివృద్ధి చేయడానికి విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఈ అథారిటీకి డిప్యూటీ సీఈవోగా వ్యవహరిస్తారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలోనే ఈ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తా. కేంద్రం నుంచి వచ్చే నిధులతో అనేక ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. ఈ అభివృద్ధిలో భాగంగా, ఎంఐజీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన 48 గంటల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ప్లాట్‌ను అప్పగించేలా చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం తాత్కాలికంగా వీఎంఆర్‌డీఏలో రిజిస్ట్రేషన్ డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నారు.సవరించిన మాస్టర్‌ప్లాన్ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే 3,500 అభ్యర్థనలపై నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాలను వచ్చే నెల మొదటి వారంలో సాంకేతిక కమిటీకి అందజేస్తారు. ఆ కమిటీ పరిశీలించి, ఆమోదించిన వాటిపై మళ్లీ ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరిస్తారు. అలాగే, ఈ నెల 29న జరిగే బోర్డు సమావేశంలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ ప్రాజెక్టులలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో (పీపీపీ) చేపట్టేవి కూడా ఉన్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చే ఏడాదికి అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. ఆలోగా విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రహదారుల్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం వచ్చే పర్యాటకులు, అతిథుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుస్తున్న ఈ డబుల్‌డెక్కర్ బస్సులను సింహాచలం వైపు నడిపేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మార్పు వెనుక ప్రధాన కారణం, ప్రస్తుతం ఉన్న మార్గంలో బస్సులకు ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడమే. పర్యాటకులను ఎక్కువగా ఆకట్టుకుని, బస్సుల వినియోగాన్ని, తద్వారా ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నారు. ఈ కొత్త మార్పులో భాగంగా, అధికారులు శనివారం ఒక ట్రయల్‌రన్‌ను విజయవంతంగా నిర్వహించారు.విశాఖ వ్యాలీ మార్గం గుండా జాతీయ రహదారిపై హనుమంతువాక, అడవివరం ప్రాంతాల మీదుగా సింహాచలం వరకు ప్రయాణించి, తిరిగి బీచ్‌రోడ్డుకు చేరుకుంది. ఈ విషయాన్ని సిబ్బంది తెలిపారు. నెల రోజుల క్రితం, ఓపెన్‌టాప్ డబుల్‌డెక్కర్ బస్సును అందుబాటులోకి తెచ్చినప్పుడే, ఈ రెండు బస్సులను ఆర్కేబీచ్, తొట్లకొండ ప్రదేశాల నుంచి బీచ్‌రోడ్డు మీదుగా సింహాచలం వరకు నడిపే ఆలోచన ఉందని అధికారులు అప్పట్లోనే తెలిపారు. ఇప్పుడు ఆ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో పర్యాటకులకు కొత్త అనుభూతిని అందించేందుకు ప్రభుత్వం 'హాఫ్ ఆన్ హాఫ్ ఆఫ్' పేరుతో రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రవేశపెట్టింది. ఆగస్టులో ప్రారంభమైన ఈ బస్సులు ఆర్కే బీచ్ నుండి తొట్లకొండ వరకు నడుస్తున్నాయి. ఈ బస్సులో మొత్తం 11 స్టాపులలో ఆగుతూ పర్యాటక ప్రదేశాలను చూసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఎత్తైన డబుల్ డెక్కర్ బస్సు పైనుండి నగరాన్ని, సముద్రాన్ని వీక్షించడం ఒక అద్భుతమైన అనుభూతినిస్తుంది.విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ బస్సుల్లో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 టికెట్ ధరతో (జీఎస్టీ అదనం). ఈ బస్సుల ద్వారా రోజుకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఆదాయం వస్తోందని చెబుతున్నారు. ప్రారంభంలో రోజుకు రూ.2వేల నుంచి రూ.3వేల ఆదాయం మాత్రమే వచ్చేది.. తర్వాత పర్యాటకుల ఆదరణ పెరిగింది. ఈ డబుల్ డెక్కర్ బస్సులు విశాఖలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన ఆర్‌కే బీచ్, టీయూ 142, కురుసురా మ్యూజియం, కైలాసగిరి, విశాఖ మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్, రుషికొండ వేంకటేశ్వరస్వామి దేవాలయం, తెన్నేటి పార్కు, తొట్లకొండ మార్గంలో ప్రయాణిస్తాయి.



# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి.

ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు.

ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి, తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచుమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉ న్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# వైకుంఠ దర్శనానికి 24 లక్షల మంది దరఖాస్తులు

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమలలో డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకూ వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లను ఈ డిప్ ద్వారా కేటాయిస్తున్నారు. మొదటి మూడు రోజుల టోకెన్లను ఈ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ డిప్ రిజిస్ట్రేషన్ కోసం భారీ స్పందన వచ్చింది. ఏకంగా 24 లక్షల మంది వైకుంఠ ద్వార దర్శనాలకు నమోదు చేసుకున్నారు.తిరుమల వైకుంఠ ద్వార దర్శనాల కోసం భారీగా డిమాండ్ వచ్చింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని డిసెంబర్ 30వ తేదీ నుంచి పది రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలను కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని మొదటి మూడు రోజులకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను తిరుమల తిరుపతి దేవస్థానం ఈ డిప్ ద్వారా కేటాయించనుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించగా.. ఈ–డిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు సోమవారం సాయంత్రంతో ముగిసింది. డిసెంబర్ 30,31, జనవరి ఒకటో తేదీకి సంబంధించి మొత్తం లక్షా 80 వేల వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు అందుబాటులో ఉన్నాయి.అయితే1.80 లక్షల టోకెన్ల కోసం ఏకంగా 24 లక్షల మందికిపైగా భక్తులు ఈ–డిప్ ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ విషయాన్ని టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి పర్వదినం కావటం.. ఆ మరుసటి రోజైన డిసెంబర్ 31 ద్వాదశి, జనవరి 1 నూతన సంవత్సరం కావటంతో భక్తులు భారీగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మూడు రోజులకు గానూ 9.6 లక్షల రిజిస్ట్రేషన్ల ద్వారా 24,05,237 మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనాల కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ డిప్ లాటరీని డిసెంబరు 2న తీయనున్నారు. ఇందులో ఎంపికైన భక్తులకు టీటీడీ టోకెన్లు కేటాయించనుంది.మొదటి మూడు రోజుల తర్వాత మిగిలిన ఏడు రోజులు శ్రీవారి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. అలాగే 300 రూపాయల దర్శనం టోకెన్లు రోజుకు 15 వేల చొప్పున జారీ చేయనున్నారు. శ్రీవాణి టికెట్లను కూడా రోజుకు వేయి చొప్పున కేటాయిస్తారు. డిసెంబర్ ఐదో తేదీన వీటిని ప్రత్యేకంగా టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే తిరుపతి స్థానికులకు కూడా శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 6, 7,8వ తేదీలలో ఆఖరి మూడు రోజులు రోజుకు 5వేల టోకెన్లు చొప్పున స్థానికులకు కేటాయిస్తారు. ఈ టికెట్లను డిసెంబర్ 10న విడుదల చేస్తారు. వైకుంఠ ద్వారా దర్శనాల నేపథ్యంలో ప్రోటాకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.మరోవైపు తిరుమల తరహాలోనే టీటీడీ పరిధిలోని ఇతర ఆలయాలలోనూ భక్తులకు నిత్యాన్నదానం అమలు చేయనున్నారు. భక్తులకు అన్నప్రసాదాలను రుచిగా, శుచిగా, నాణ్యంగా అందించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం అధికారులతో సమీక్షించిన టీటీడీ ఈవో.. పలు అంశాలపై చర్చించారు. టీటీడీ ఆలయాలలో అన్నప్రసాదాల పంపిణీ నేపథ్యంలో.. అన్నప్రసాదాల తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. టీటీడీ ఆలయాలలో ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాల వివరాలతో రోజువారీ నివేదిక రూపొందించాలన్నారు. టీటీడీలోఅన్య మతస్తులు ఉంటే వారిని గుర్తించాలని.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై నివేదిక తయారు చేయాలని టీటీడీ ఈవో అధికారులను ఆదేశించారు.




# బీజేపీ గూటికి విడుదల రజనీ...

చిలుకలూరిపేట వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి విడదల రజనీ వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన చేస్తారని అంటున్నారు. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతంలో హడావుడి చేసే ఆమె ఇటీవల రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. విడదల రజనీ గత ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అక్కడ అయితే గెలవడం కష్టమని 2019లో తాను పోటీ చేసి గెలిచిన చిలుకలూరిపేట నియోజకవర్గానికే మళ్లీ వచ్చారు. అక్కడ ఏడాదిగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ఇటీవల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి .. గుంటూరు జిల్లాలో ఇంచార్జులను మార్చాని నిర్ణయించుకున్నారు. రేపల్లెలో పార్టీ నేతలు ఎవరూ బలంగా లేకపోవడం, సామాజిక సమీకరణాలతో విడదల రజనీని అక్కడ పని చేసుకోవాలని సూచించారు. విడుదల రజనీ భర్త కాపు సామాజికవర్గం, ఆమె ముదిరాజ్ వర్గానికి చెందిన వారు. ఈ కారణంగా రేపల్లెలో అయితే సామాజికపరంగా కలసి వస్తుందని అక్కడకు వెళ్లి పని చేసుకోవాలని సూచించారు. రేపల్లె వైసీపీ నేత మోపిదేవి వెంకటరమణారావు టీడీపీలో చేరిపోయారు. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు. ఆయన మళ్లీ వైసీపీలోకి వచ్చే అవకాశం లేదు. అలాగే గత ఎన్నికల్లో వైసీపీ త రపున పోటీ చేసిన మాజీ మంత్రి ఈపూరి సీతారావమ్మ కుమారుడు ఈపూరి గణేష్ సమర్థంగా పని చేయడం లేదని ఆయన వల్ల కాదని వైసీపీ అధినాయకత్వం క్లారిటీకి వచ్చింది. అందుకే మార్చాలని నిర్ణయించుకుంది.కానీ టీడీపీకి కంచుకోట లాంటి రేపల్లే నియోజవకర్గానికి వెళ్లి తాను మరోసారి రాజకీయంగా బలవడానికి సిద్ధంగా లేనని విడదల రజనీ చెబుతున్నట్లుగా తెలుస్తోంది. చిలుకలూరిపేట నియోజవకర్గంలోనే ఇంచార్జ్ గా కొనసాగిస్తే తాను పార్టీలో ఉంటానని మరోసారి మార్చాలని అనుకుంటే తాను పార్టీ మారిపోతానని ఆమె పార్టీ ముఖ్యులకు సంకేతాలు పంపారు. అయితే పార్టీ నుంచి ఆమెకు ఇంకా సానుకూల స్పందన లేదు. అందుకే ఆమె పార్టీ మారిపోతారన్న లీకులు వస్తున్నాయని చెబుతున్నారు. ఒక వేళ జగన్.. మనసు మార్చుకుని చిలుకలూరిపేట ఇంచార్జ్ గానే కొనసాగాలని ఆఫర్ ఇస్తే.. విడదల రజనీ పార్టీ మారే అవకాశాలు లేవని చెబుతున్నారు.



జనవరి 4న

# మన శంకర వర ప్రసాద్ గారు ట్రైలర్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి హైలీ యాంటిసిపేటెడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు', విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే అదుతేమైన ప్రమోషనల్ కంటెంట్, ఆకట్టుకునే ప్రచార కార్యక్రమాలతో భారీ సంచలనం సృష్టిస్తోంది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. 'మీసాల పిల్ల' పాట 100 మిలియన్లకు పైగా వ్యూస్ దాటగా, 'శశిరేఖ' పాట దాదాపు 40 మిలియన్ల వ్యూస్ తో ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. చిరంజీవి, వెంకటేష్ నటించిన పాట 'సంక్రాంతి అదిరిపోద్ది' ఒక ఫెస్టివల్ సాంగ్ లా మారింది. 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్ర బృందం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయనున్నారు. అనిల్ రావిపూడి ఇప్పటికే ఇది హై-వోల్టేజ్ మాస్ ఎలిమెంట్స్‌తో పాటు క్రైమ్ డ్రామా షేడ్స్ కలిగిన ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఉండబోతుందని హింట్స్ నేపథ్యంలో ట్రైలర్ కోసం ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తుండగా, కేథరీన్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనవరి 12, 2026న థియేటర్లలోకి గ్రాండ్‌గా విడుదల కానుంది.



# సమ్మర్‌లో ఉస్తాద్ భగత్ సింగ్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటేనే ఒక బ్రాండ్. ఆయన పేరు వినిపిస్తే చాలు అభిమానుల్లో ఉత్సాహం ఒక్కసారిగా రెట్టింపు అవుతుంది. ముఖ్యంగా దర్శకుడు హరీష్ శంకర్‌తో కలిసి పవన్ చేసిన గబ్బర్ సింగ్ సినిమా అప్పట్లో బాక్సాఫీస్ దగ్గర స ృష్టించిన సంచలనం ఇప్పటికీ ఫ్యాన్స్ మర్చిపోలేరు. పవన్ మాస్ డైలాగ్స్, స్టైలిష్ మేనరిజమ్స్, పోలీస్ పాత్రలో ఆయన ఎనర్జీ అన్నీ కలసి గబ్బర్ సింగ్‌ని ఇండస్ట్రీ హిట్‌గా నిలబెట్టాయి. ఆ సినిమా పవన్ కెరీర్‌లోనే కాదు, టాలీవుడ్ మాస్ ఎంటర్‌టైనర్స్ లిస్టులోనూ ప్రత్యేక స్థానం సంపాదించింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ ఈ సమ్మర్‌లో థియేటర్లలోకి రానుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. హరీష్ శంకర్ దర్శకత్వంలో, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ స్టైలిష్ లుక్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తుండగా, దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు

# భర్త మహాశయులకు విజ్ఞప్తి వామ్మో వాయ్యో సాంగ్ లాంచ్



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఈ చిత్రంలో రవితేజ సరసన డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. మొదటి రెండు పాటలు ఇప్పటికే అదుతేమైన స్పందనను పొందాయి. ఇప్పుడు, మేకర్స్ మూడవ ట్రాక్ వామ్మో వాయ్యో ను వరంగల్ లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్ లో లాంచ్ చేశారు. భీమ్స్ సిసిరోలియో మరోసారి మాస్ ఆడియన్స్ కట్టిపడేసే సాంగ్ కంపోజ్ చేశారు. 'వామ్మో వాయ్యో' ఫుల్ జోష్‌తో సాగే ఫోక్ ట్రాక్‌గా నిలుస్తూ, వినగానే ఎనర్జీని ఇస్తుంది. లైవ్లీ ఆర్కెస్ట్రేషన్ పాటకు ప్రాణం పోస్తే, స్వాతి రెడ్డి అందించిన ప్రత్యేకమైన వాయిస్ ఈ పాటను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆమె వాయిస్‌లో ఉన్న ఆ ప్రత్యేక టోన్ పాటకు అదిరిపోయే ఎట్రాక్షన్ ని జోడించింది. రవితేజ తన ట్రేడ్‌మార్క్ ఎనర్జిటిక్ డాన్స్‌తో మరోసారి అభిమానులను అలరించారు. ఆశికా రంగనాథ్, డింపుల్ హయతి ఇద్దరూ గ్లామర్‌తో పాటు డ్యాన్స్ మూమెంట్స్ తోఆకట్టుకున్నారు. ముగ్గురి మధ్య కెమిస్ట్రీ స్క్రీన్ డాన్స్ ఫ్లోర్‌ను పూర్తిగా దద్దరిల్లేలా చేస్తుంది. 'వామ్మో వాయ్యో' ఆల్బమ్‌లో ఇప్పటివరకు వచ్చిన బెస్ట్ సాంగ్‌గా అలరించింది. ఈ పాట సినిమాపై ఉన్న బజ్‌ను ఇంకో లెవల్‌కు తీసుకెళ్ళింది.

# సువర్ణ టెక్స్టైల్స్ ఫస్ట్ లుక్ విడుదల



శివకుమార్ రామచంద్రవరపు, డిబోరా డోరిస్ ఫెల్, రాజశేఖర్ అనింగి, విక్రమాదిత్య డాంబర్ ప్రధాన పాత్ర దారులుగా ప్రశాంత్ నామిని రచన దర్శకత్వంలో తెరకెక్కుతున్న "సువర్ణ టెక్స్టైల్స్ " చిత్రం ఫస్ట్ లుక్ విడుదల అయింది. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఎ.వై.వి.ప్రొడక్షన్స్, సనాతన క్రియేషన్స్ బ్యానర్స్ పై నిర్మాత అనిల్ ఈరుగుదిండ్ల నిర్మిస్తున్నారు. త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. రెండు షెడ్యూల్లలో షూటింగ్ కంప్లీట్ చేసి... ఆగస్టులో సినిమాని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు నిర్మాత అనిల్ తెలిపారు. ఫస్ట్ లుక్ కి యూత్ లో మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఇందులో యూత్ కి నచ్చే కొంత అడల్ట్ కంటెంట్ కి కామెడీని కూడా జోడించి చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అన్నారు.




# 'గోదారి గట్టుపైన' టీజర్ లాంచ్

మేమ్ ఫేమస్ తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్ 'గోదారి గట్టుపైన' సినిమాతో అల రించబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. MR ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. గోదారి గట్టుపైన ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. గోదావరి తీర ప్రాంతం నేపథ్యంగా రూపొందిన ఈ చిత్రం, గ్రామీణ జీవితంలోని ఉత్సాహాన్ని 'ఆస్కార్ గ్యాంగ్'గా పాపులరైన ఫ్రెండ్స్ గ్యాంగ్ ద్వారా ఆకట్టుకునేలా చూపించారు. సుమంత్ ప్రభాస్ రాజు పాత్ర సరదా మనస్తత్వం కలిగిన యువకుడిగా కనిపించారు. అతని జీవితంలో మాయ రావడంతో మొదలయ్యే ప్రేమకథ జాలీగా, హ్యూమర్, స్నేహం- పండుగ వాతావరణాల మధ్య ఆహ్లాదంగా సాగుతుంది. వైబ్రెంట్ విజువల్స్‌తో నిండిన టీజర్‌లో స్నేహితుల గ్యాంగ్ మధ్య కెమిస్ట్రీ, లీడ్ జంట మధ్య పుట్టే హార్ట్ టచ్చింగ్ రొమాన్స్‌ను అందంగా చూపించారు. హాస్యం, ప్రేమ, భావోద్వేగాలను మేళవిస్తూ దర్శకుడు సుభాష్ చంద్ర కొత్తదనంతో కూడిన హార్ట్‌వార్మింగ్ కథనాన్ని అందించారు.

# 'ద్రౌపది 2'లో విలన్‌గా చిరాగ్ జానీ

అనౌన్స్‌మెంట్ రోజు నుంచే ప్రేక్షకుల్లోనే కాకుండా సినీ వర్గాల్లోనూ మోహన్.జి దర్శకత్వంలో రూపొందుతోన్న హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'ద్రౌపది 2'పై అంచనాలు పెరుగుతున్నాయి. 14వ శతాబ్దంలో దక్షిణ భారతదేశపు నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో బహుభాషా చిత్రంగా రూపొందించారు. సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. రిచర్డ్ రిషి లుక్, చక్కటి పాటలు, విజువల్స్ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింతగా పెంచాయి. ఇందులో చిరాగ్ జానీ విలన్‌గా నటిస్తుండటం అంచనాలను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాయి. చిత్ర దర్శకుడు మోహన్.జి మాట్లాడుతూ "మహమ్మద్‌బీన్ తుగ్లక్ పాత్రలో చిరాగ్ నటించారు. ఈ పాత్రను విలన్‌గానే కాకుండా.. తను తీసుకునే నిర?యాల వల్ల సమస్యల్లో పడే పాలకుడిగా చూపించే క్రమంలో దాన్ని చిరాగ్ అదుతేంగా పోషించారు. చరిత్రలో తుగ్లక్‌ను తెలివైన మూరు?డు అని



అంటుంటారు. ఇలాంటి పాత్రను చేయాలంటే లుక్ పరంగా గంభీరంగా కనిపిస్తూనే మేథస్సు, తెలివిని బ్యాలెన్స్ చేస్తూ నటించే యాక్టర్ కావాలి. ఇలాంటి వేరియేషన్‌ను చూపించటం చాలా కష్టంతో కూడుకున్నది. చిరాగ్ ఆ పాత్రలో పూర్తిగా లీనమై నటించి పాత్రలో అన్నీ రకాల ఎమోషన్స్‌ను అదుతేంగా పలికించారు" అన్నారు. ద్రౌపది 2లో 'ద్రౌపతి 2' సినిమాలో రిచర్డ్ రిషి హీరోగా ,రక్షణ ఇందుసుదన్ హీరోయిన్‌గా నటించారు. నట్టి నటరాజ్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్.

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com